# 19- తహజ్జుద్

## దాని ఘనత

﴿ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا ﴾ السجدة:١٦

**వారి వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి. తమ ప్రభువును వారు భయంతోనూ, ఆశతోనూ వేడుకుంటారు. (32: అస్సజ్దా: 16).**

﴿ كَانُوا قَلِيلاً مِنَ اللَّيْلِ مَا يَهْجَعُونَ، وَبِالْأَسْحَارِ هُمْ يَسْتَغْفِرُونَ ﴾ الذاريات:١٧-١٨

**రాత్రి వేళలో చాలా తక్కువ నిదురపోయేవారుగా అదే రాత్రి చివరి గడియలలో క్షమాపణ వేడుకునేవారుగా ఉండేవారు.** (**51: జారియాత్: 18**).

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **أَفْضَلُ الصِّيَامِ بَعْدَ رَمَضَانَ شَهْرُ اللَّهِ الْمُحَرَّمُ وَأَفْضَلُ الصَّلَاةِ بَعْدَ الْفَرِيضَةِ صَلَاةُ اللَّيْلِ.**

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారుః "**రమజాను మాసపు ఉపవాసాల తరువాత శ్రేష్ఠమైన ఉపవాసాలు అల్లాహ్ యొక్క మాసము ముహర్రంలో పాటించేవి. ఫర్జ్ నమాజు తరువాత శ్రేష్ఠమైన నమాజ్ రాత్రి నమాజ్" (తహజ్జుద్).** (ముస్లిం).

عن أبي سعيد الخدري ﷺ قال: قال رسول الله ﷺ: **مَنْ اسْتَيْقَظَ مِنْ اللَّيْلِ وَأَيْقَظَ امْرَأَتَهُ فَصَلَّيَا رَكْعَتَيْنِ جَمِيعًا كُتِبَا مِنْ الذَّاكِرِينَ اللَّهَ كَثِيرًا وَالذَّاكِرَاتِ.**

ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారని, అబూసఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఏ వ్యక్తి అయితే రాత్రి పూట మేల్కొని, తన ఇంటి వారిని మేల్కొలిపి, ఇద్దరు నమాజు చేసుకున్నచో వారిద్దరూ అల్లాహ్ ను అధికంగా స్మరించే స్త్రీ పురుషులలో లిఖించబడుతారు**". (అబూ దావూద్).

عن ابي هريرة ﷺ أن رسول الله ﷺ قال: **يَعْقِدُ الشَّيْطَانُ عَلَى قَافِيَةِ رَأْسِ أَحَدِكُمْ إِذَا هُوَ نَامَ ثَلَاثَ عُقَدٍ يَضْرِبُ كُلَّ عُقْدَةٍ عَلَيْكَ لَيْلٌ طَوِيلٌ فَارْقُدْ فَإِنْ اسْتَيْقَظَ فَذَكَرَ اللَّهَ انْحَلَّتْ عُقْدَةٌ فَإِنْ تَوَضَّأَ انْحَلَّتْ عُقْدَةٌ فَإِنْ صَلَّى انْحَلَّتْ عُقْدَةٌ فَأَصْبَحَ نَشِيطًا طَيِّبَ النَّفْسِ وَإِلَّا أَصْبَحَ خَبِيثَ النَّفْسِ كَسْلَانَ.**

ప్రవక్త ﷺ ఇలా తెలిపారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**మనిషి రాత్రి వేళ పడుకున్న తరువాత షైతాన్ అతని ముచ్చులి గుంటపై మూడు ముళ్ళు వేస్తాడు. ప్రతి ముడి మీద 'రాత్రి ఇంకా చాలా ఉంది, హాయిగా పడుకో' అంటూ మంత్రించి ఊదుతాడు.**

**అప్పుడు మనిషి మేల్కొని అల్లాహ్ ని స్మరించగానే ఒక ముడి ఊడిపోతుంది. తర్వాత వుజూ చేస్తే రెండవ ముడి ఊడిపోతుంది. ఆ తర్వాత నమాజ్ చేస్తే మూడవ ముడి కూడా ఊడిపోతుంది. దాంతో ఆ వ్యక్తి తెల్లవారు జామున ఎంతో ఉత్సాహంతో, సంతోషంతో లేస్తాడు. అలా చేయకపోతే వళ్ళు బరువయి బద్ధకంగా లేస్తాడు".** (బుఖారి, ముస్లిం).

عن جابر ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **إِنَّ فِي اللَّيْلِ لَسَاعَةً لَا يُوَافِقُهَا رَجُلٌ مُسْلِمٌ يَسْأَلُ اللَّهَ خَيْرًا مِنْ أَمْرِ الدُّنْيَا وَالْآخِرَةِ إِلَّا أَعْطَاهُ إِيَّاهُ وَذَلِكَ كُلَّ لَيْلَةٍ.**

**"నిశ్చయంగా రాత్రి వేళ ఓ గడియ ఉంది. అందులో ఏ ముస్లిం వ్యక్తి అయితే అల్లాహ్ తో ఇహపరలోకాల మేలు కోరుకుంటాడో అల్లాహ్ అతనికి అది ప్రసాదిస్తాడు. అది అలాగే ప్రతి రాత్రి జరుగుతుంది"** అని ప్రవక్త ﷺ తెలుపగా నేను విన్నాను, అని జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు.

## విశేషాలు:

1- తహజ్జుద్ ఘనత చాలా ఉంది.

2- తహజ్జుద్ నమాజ్ హృదయం (ధర్మమునర్థం చేసుకొనుటకు), విశాలంగా యుండుటకు మరియు శుద్ధి కొరకు ఒక కారణం.

## తహజ్జుద్ విధానం

عن عائشة ﷺ قالت: **ما كان رسول الله ﷺ يزيد في رمضان ولا في غيره على إحدى عشرة ركعة، يصلي أربعا فلا تسأل عن حسنهن وطولهن، ثم يصلي أربعا فلا تسأل عن حسنهن وطولهن، ثم يصلي ثلاثا، قالت عائشة: قلت يا رسول الله أتنام قبل أن توتر؟ قال: يا عائشة إن عينيّ تنامان ولا ينام قلبي**

ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం ప్రకారం: రమజాను మాసంలో అయినా ఇతర మాసాలలో అయినా ప్రవక్త ﷺ పదకొండు రకాతులకు మించి (నఫిల్) నమాజ్ చేసేవారు కాదు. మొదట నాలుగు రకాతులు

చేస్తారు. ఈ నాలుగు రకాతుల నమాజ్ ఎంతో సుందరంగా, సుదీర్ఘంగా, వర్ణనాతీతంగానూ ఉంటుంది. దాని తరువాత మరో నాలుగు రకాతుల నమాజు చేస్తారు. ఇది కూడా ఎంతో సుందరంగా, సుదీర్ఘంగా, వర్ణాతీ-తంగా ఉంటుంది. ఆ తరువాత మరో మూడు రకాతులు చేస్తారు. నేను దైవ ప్రవక్తను ఉద్దేశించి, 'మీరు విత్ర్ నమాజ్ చేయడానికి ముందు పడుకుంటారా? అని అడిగాను. అందుకాయన "**ఆయిషా! నా కళ్ళు తప్పక నిద్రిస్తాయి. కాని హృదయం మాత్రం (మేల్కొనే ఉంటుంది. అది) ఎన్నటికీ నిద్రించదు**" అని బదులిచ్చారు. (బుఖారి, ముస్లిం).

عن عبد الله بن عمرو رضي الله عنهما أن رسول الله ﷺ قال له: **أَحَبُّ لصَّلَاةِ إِلَى اللَّهِ صَلَاةُ دَاوُدَ عَلَيْهِ السَّلَام وَأَحَبُّ الصِّيَامِ إِلَى اللَّهِ صِيَامُ دَاوُدَ وَكَانَ يَنَامُ نِصْفَ اللَّيْلِ وَيَقُومُ ثُلُثَهُ وَيَنَامُ سُدُسَهُ وَيَصُومُ يَوْمًا وَيُفْطِرُ يَوْمًا**

ప్రవక్త ﷺ తనకు చెప్పినట్లు అబ్దుల్లాహ్ బిన్ **అమ్ర్** రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**అల్లాహ్ కు ప్రియమైన నమాజ్ ప్రవక్త దావూద్ నమాజ్. మరియు ప్రియమైన రోజా కూడా ప్రవక్త దావూద్ రోజా. వారు సగం రాత్రి పడుకుని మూడవ భాగంలో (నమాజు చేయుటకు) లేచి మళ్ళీ ఆరవ భాగంలో నిద్రించేవారు. ఒక రోజు వదలి మరొక రోజు ఉపవాసం ఉండేవారు**". (బుఖారి).

عن ابن عمر رضي الله عنه أن رجلا سأل رسول الله ﷺ عن صلاة الليل فقال رسول الله ﷺ: **صَلَاةُ اللَّيْلِ مَثْنَى مَثْنَى فَإِذَا خَشِيَ أَحَدُكُمْ الصُّبْحَ صَلَّى رَكْعَةً وَاحِدَةً تُوتِرُ لَهُ مَا قَدْ صَلَّى**

ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి ప్రవక్త ﷺ తో రాత్రి వేళ (తహజ్జుద్) నమాజ్ గురించి అడిగాడు, దానికి ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారుః "**రాత్రి వేళ నమాజు రెండేసి రకాతుల చొప్పున చేయాలి. ఇక ఉషోదయం సమీపిస్తుందని భావించినపుడు ఒక రకాత్ పఠించాలి. దీని వల్ల (అప్పుడు చేసిన) మొత్తం నమాజులు విత్ర్ అయిపోతాయి**". (బుఖారి, ముస్లిం).

عن عائشة رضي الله عنها قالت: كان رسول الله ﷺ إذا قام من الليل افتتح صلاته بركعتين خفيفتين.

'ప్రవక్త ﷺ రాత్రి మేల్కొన్నచో నమాజు యొక్క ప్రారంభం సంగ్రహమైన రెండు రకాతులతో చేసేవారు' అని ఆయిష రజయల్లాహు అన్హా తెలిపారు. (ముస్లిం).

## విశేషాలు:

1- రాత్రి నమాజు రెండేసి రకాతులు.

2- రాత్రి (తహజ్జుద్) నమాజ్ పదకుండు రకాతులు ధర్మ సాంప్రదాయం.

3- రాత్రి మూడవ భాగములో మేల్కొని నమాజ్ చేయుట ఘనతతో కూడినది.

4- రాత్రి నమాజు సంగ్రహమైన రెండు రకాతులతో ఆరంభించాలి.